# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
1 ఆగస్టు 2025


## నాగరాజు పదవి విరమణ వేడుకలు




**మహేశ్వరం, జులై 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర భాష , సాంస్కృతిక శాఖలో ఫీల్డ్ ఆఫీసర్‌గా విశిష్ట సేవలు అందించిన రాయ కంటి నాగరాజు పదవి విరమణ చేసిన సందర్భంగా గురువారం నాడు రవీంద్ర భారతీ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాతనగర బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరే గింపు కమిటీ మాజీ ప్రధాన్ కార్యదర్శి, హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ పదవి విరమణ చేసిన నాగరాజును శాలువ కప్పి, మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృ తిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, అడిషనల్ డైరెక్టర్ సి.హెచ్.రఘు నందన్‌తో పాటు సాంస్కృతిక శాఖ సిబ్బంది, వివిధ జిల్లాల నుండి వచ్చిన సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు. క్రాంతి కుమార్ మాట్లా డుతూ బోనాల పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకి ఆలయ కమిటీ ప్రతినిధులకు, కళాకారుల బృందాలకు నాగరాజు ఎంతో సహకరించిన, ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి అని అన్నారు.

## అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ లో నాని, రంజిత్ ఏర్పాటు చేసిన అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆరోగ్యాలతో వర్ధిల్లాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,శ్రీనివాస్, పవన్ గౌడ్, హర్భజన్ సింగ్, మరలింగ, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం విరాళం

**60 గజాల రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన దాత..**

**రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి**



**చేవెళ్ల జులై 31(నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డు కార్మికురాలు తూర్పాటి అండాలకు 60 గజాల స్థలం విరాళంగా రిజిస్ట్రేషన్ చేసి డాక్యుమెంటును సత్యనారాయణ రెడ్డి అందజేశారు.కార్మికురాలు అండాలుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో స్థలం లేకపోవడంతో ఆమెకు ఇంటి స్థలాన్ని ఉచితంగా పొల్యూషన్ బోర్డు సభ్యుడు ఇచ్చేందుకు ముందుకు వచ్చాడు. ఈ మేరకు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశం సమక్షంలో కార్మికురాలు అండాలకు పట్టా కాగితాలు అందజేశారు. కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య,, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదు..

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** స్థానికంగా చేపట్టే పలు అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎన్క్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణం పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినదన్నారు. వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులుపై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరుతుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్నీ రకాల మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సునీత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఏపీఎంకు ఘన సన్మానం



**కోదాడ,జులై 31(నినాదం):** అనంతగిరి మండలంలో విధులు నిర్వహించి బదిలీపై తిరుమలగిరి మండలానికి వెళుతున్న ఏపీఎం లక్ష్మిని గురువారం మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు. నూతనంగా అనంతగిరి మండలం ఏర్పడిన నుండి మండలంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం నుండి రుణాలను అందించడంలో భాగంగా ఏపీఎం చేసిన కృషిని కొనియా డారు. సమైక్య కార్యాలయంలో సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయ పరుచుకుంటూ జిల్లాస్థాయిలో మండలానికి గుర్తింపు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్, సిసిలు వివోఏలు మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఏర్పాటైన మద్యం దుకాణాలను తొలగించాలి

**రామిరెడ్డిపాలెం కాలనీవాసులు డిమాండ్**

**కోదాడ,జులై 31(నినాదం):** అనంతగిరి మండల పరిదిలోని వెంకట్రాంపురం, రామిరెడ్డిపాలెం సెంటర్లోని రామాలయం స్థలంలో కొందరు అక్రమంగా ఏర్పాటు మద్యం దుకాణాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రామాలయం చుట్టూ ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు చెత్తచెదారంతో నిండిపోయిందని, తరచుగా గ్రామస్తులు రామాలయంలో పూజలు నిర్వహించుకునేందుకు వెళ్తుండగా మద్యం సీసాలు దర్శనమిస్తుండటంతో తీవ్ర మనస్తాపానికి గురి అవుతున్నట్లు తెలిపారు.రామాలయం ఎదుట నూతన బస్టాండ్ నిర్మించేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చి నిధులు సమీకరించినప్పటికి అక్రమ మద్యం దుకాణాలు ఉండటంతో బస్టాండ్ నిర్మాణం ఆగిపోందని తెలిపారు. అంతేకాక దేవాలయ స్థలంలో మలమూత్ర విసర్జన చేస్తూ దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్నారని వాపోయారు. రాత్రి 12గంటల వరకు మద్యం సేవిస్తుండటంతో వెంకట్రాం పురం ఇందిరమ్మ కాలనీ, రామిరెడ్డి పాలెం మహిళలు ఇంటినుండి బయకు రావాలంటే భయాందోళనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే దేవాలయ ఇప్పటి వరకు ఉన్న తాత్కాలిక నిర్మాణాలు ఉండగా సిమెంటు ఇటుకలతో నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఆధికారులు వెంటనే స్పందించి అక్రమ మద్యం దుకాణాలపై చర్యలు చేపట్టి



వాటిని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కోడ్ కూయకముందే..
# రాజీవ్ యువ వికాసం వచ్చేనా...!

### సందిగ్ధంలో లబ్దిదారులు..!

**ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూపులు**

**విశేషంగా ఆదరణ పొందిన పథకం**




**కోదాడ,జులై 31(నినాదం):** నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 4 నెలల క్రితం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టింది.ఈ పథకం కింద ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యూఎస్,మైనార్టీలకు రూ.50 వేల నుంచి మొదలుకొని రూ.4 లక్షల వరకు వివిధ రకాల యూనిట్ల కొనుగోలుకు బ్యాంకు లింకేజీతో కూడిన రుణాలు అందించాలని నిర్ణయించింది. రూ.50 వేల యూనిట్కు 100 శాతం సబ్సిడీ.రూ.2 లక్షల రుణాలకు 80 శాతం సబ్సిడీ, రూ.2లక్షల పైనుంచి రూ.4 లక్షల యూనిట్ల కోసం 70శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబంలోని ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆన్లైన్ పాటు ఆఫ్లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించారు.

**సూర్యాపేట జిల్లాలో 60,304 మంది దరఖాస్తులు..**

రాజీవ్ యువ వికాసం పథకానికి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 16,738 యూనిట్లు లక్ష్యం కాగా జిల్లాలో వివిధ వర్గాలకు చెందిన నిరుద్యోగులు 60,304 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే లబ్దిదారుల ఎంపిక కోసం మండలాల వారీగా రుణ లక్ష్యాలను ఖరారు చేశారు. దీంతో లబ్దిదారుల్లో ఆశలు మొదలయ్యాయి. ఇందుకు అనుగుణంగానే ఈ పథకాన్ని గత నెల జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నుంచి ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ నేటికీ పథకం అమలుకు నోచుకోలేదు.నెల రోజులు దాటినరాజీవ్ యువ వికాసం. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో దరఖాస్తుదారుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ సాకుతో ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా..? లేదా అని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగా పథకం ఎప్పుడు ప్రారంభమవుతుంది, తాము పెట్టుకున్న యూనిట్లు తమకు వస్తాయా అనే ఆశతో లబ్దిదారులు ఎదురుచూస్తున్నారు.

**కొలిక్కిరాని జాబితాలు**

రుణాల కోసం వచ్చిన దరఖాస్తుల నుంచి మండల స్థాయిలోనే అర్హుల జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంది. జాబితాలను జిల్లా స్థాయికి పంపిస్తే.. అక్కడ బడ్జెట్ అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపాల్సి ఉంది. కానీ మండల లెవెల్ కమిటీలు తుది జాబితాలను పూర్తి చేయ దంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలు స్తోంది. ప్రధానంగా ఈ కమిటీలో ఎంపీ డీవో, మండల స్థాయి సిబ్బంది, బ్యాంక్ అధికారులు ఉండగా.. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ల కారణంగానే ఇంకా తుది జాబితాలు సిద్ధం కాలేదని సమాచారం.ఈ నేపథ్యంలో జాబితాలు ఎప్పుడు పూర్తవు తాయి..? మంజూరు పత్రాలు ఎప్పుడు ఇస్తారు అని దరఖాస్తుదారులు ఎదురు చూస్తున్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఇంకా తుది జాబితా పూర్తి కాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే లబ్దిదారులకు దరఖాస్తు పత్రాలు ఇస్తాం. ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నాం అని జిల్లా అధికారులు తెలిపారు.

### ప్రభుత్వం హామీకి కట్టుబడి ఉండాలి.

**బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట సతీష్**
**అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా...**



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి రుణాలు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువకులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు. స్థానిక సంస్థల ఎన్నికల లోపే లబ్ధిదారులకు రుణాలు అందించాలి.

## విద్యార్థినికి నగదు బహుమతి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్) :** సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హొంగార్డు నాగయ్య కుమార్తె ఉషశ్రీ ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించడంతో గురువారం జిల్లా ఎస్పీ నరసింహ సిబ్బంది సంక్షేమంలో భాగంగా విద్యార్థినికి నగదు బహుమతి అందజేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ హరిబాబు, అశోక్ ,కే. అశోక్, సాయిరాం పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ , వెంకన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర, శ్రమదానంలో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం కార్యక్రమంలో పాల్గొనేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కుటుంబ సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు కాంగ్రెస్ ప్రజాస్వామ్యంలో ప్రజలే పరమా ధికారులు. వారి ఆశయాలు, అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం కాంగ్రెస్ రాజకీయ పార్టీ యొక్క ప్రధాన ధర్మం అని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు కాంగ్రెస్ అనే నినాదంతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల సమస్యలు వినడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక న్యాయం సాధించడం ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం ద్వారా వారి విశ్వాసాన్ని పొందడం, అభివృద్ధి పథకాలను వారికి అందుబాటులోకి తేవడం కాంగ్రెస్ ప్రాధాన్య కర్తవ్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణలో సీఎం సహాయనిధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాసంస్థల్లో సదుపా యాలు, రైతుల కోసం మద్దతు ధరలు వంటి పథకాలు రూపుదిద్దుకు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ రాంమోహన్ రెడ్డికి అధిక చార్జీల మీద వినతి అందజేత

**రాపోలు నవీన్ కుమార్, ఎండీ షోయబ్**



**హుజూర్ నగర్,జులై 31 (నినాదం):** నేరేడుచర్ల నుంచి మిర్యా లగూడ ప్రయాణించే వారిక అదనపు భారంతో ప్రయాణికులు ఇబ్బంది పడు తున్నారు అని బిఆర్ యస్ నియో జకవర్గం నాయ కులు రాపోలు నవీన్ కుమార్ మిర్యా లగూడ డిపో మేనేజర్ రాంమో హన్‌రెడ్డికి వినతిపత్రం అందజే యడం జరిగింది. నవీన్ కుమార్ మాట్లాడుతూ టోల్ గేటు ఛార్జీలు పెరిగాయని పేర్కొంటూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGS RTC) బస్సు ఛార్జీ లను పెంచింది అని కేవలం15 కీమీ దూరనికి సూపర్ లగ్జరీ కి 95 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని లగ్జరీ బస్‌కి 70 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని ఇది వరకు ఎక్స్‌ప్రెస్ బస్ అయితే రూ.30 చార్జీ ఉండేది. ఇప్పుడు దీనికి రూ. 65 చెల్లించుకోవాలిసి వస్తుంది అని ఇక ఆర్డినరీ బస్ అయితే రూ. 30 టికెట్ ఉండేది. ఇప్పుడు రూ. 50 తీసుకుంటున్నారు అని ఈ ధరల పెంపు గురించి ముందుగా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ప్రయాణి కులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురి అవుతున్నారు అని ఇంత చేసిన ఆర్డినరీ , ఎక్స్‌ప్రెస్ లో టికెట్ తీసుకున్న సిట్ దొరికితే గగనగం అని పేర్కొన్నారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలి అని డిపో మేనేజర్‌నీ కలిసి విన్నవించి వినతి పత్రం అందచేయడం జరిగింది కార్యక్రమంలో బిఆర్‌యస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షాయబ్ పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



**కోదాడ,జులై 31(నినాదం):** నిరుపేద విద్యార్థులకు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కత్రం విద్య చేయూత కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం అందించారు... అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని నెమ్మది శ్రావ్య ఐఐటీలో 3808 వ ర్యాంకు సాధించి కేరళలోని పాల్కెడ్ ఐఐటి కాలేజీలో సీటు సాధించింది. శ్రావ్య తల్లిదండ్రులు నిరుపేదలకు కావడంతో తమ కుమార్తెను చదివించే స్తోమత లేక కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కతం శ్రీకాంత్ రెడ్డిని ఆశ్రయించారు స్పందించిన శ్రీకాంత్ రెడ్డి శ్రావ్య ఐఐటి ఫీజు చెల్లించడానికి అంగీకరించి గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి సెమిస్టర్ కు సంబంధించి 45 వేల రూపాయలను చెక్కు రూపంలో విద్యార్థిని తల్లిదండ్రులకు మొగలాయి కోట లోని వారి గ్రామంలో అందించారు. అంతేకాకుండా మోతే మండల కేంద్రం కు చెందిన నిరుపేద విద్యార్థి భానత్ సంజీవ నాయక్ ఢిల్లీ ఎన్ఐటీలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా అతనికి సంబంధించిన కాలేజీ ఫీజులు కూడా కత్రం శ్రీకాంత్ రెడ్డి చెల్లిస్తున్న నేపథ్యంలో సంజీవ నాయక్ కు రెండవ సెమిస్టర్ కు సంబంధించి 90,000 సదరు విద్యార్థికి కూడా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలోని కత్రం శ్రీకాంత్ రెడ్డి స్వగృహంలో అందించారు. నిరుపేద విద్యార్థులకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన పత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## చేయూత పెన్షన్ దారుల సదస్సును విజయవంతం చేయండి



**మిర్యాలగూడ జులై 31 (నినాదం) :** మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ పంక్షన్ హాలులో ఆగస్టు ఒకటిన జరిగే చేయూత పింఛన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎండి.అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ సదస్సుకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం తదితర నాయకులు హాజరు కానున్నట్టు ఆయన తెలిపారు. వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల ఆత్మ బంధువు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో ఉన్న వికలాంగులు చేయుత పెన్షన్ దారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విహెచ్ పివిఎస్ నాయకులు సైదులు మదన్ నాయక్, పాలయూ ఆఫ్సర్, శ్రీను, విజయ్, సామ మధు, సుధాకర్, ఖాసీం, మాధవరెడ్డి , బి.నరసింహ, కె.శ్రీనివాసు, రాజయ్య, వి.సురేష్, వీ.సైదులు, ఎస్కె.ఖాసీం, శ్రీకాంత్, పీ.సతీష్, అయ్యూబ్ ఖాన్, డి.వెంకన్న, డి.వెంకన్న, ఎం.రవి, సిహెచ్.బాలకృష్ణ, దర్శనం సైదులు, మేక నాగరాజు పాల్గొన్నారు.

## కీసర మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం వేడుకలు

**ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు**




**కీసర, జులై 31,(నినాదం):** పౌరహక్కు ల దినోత్సవం సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి, కీసర మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ముఖ్య అతిథిగా హాజర య్యారు.చట్టంపై పూర్తి అవగాహన ఉండాలి.ఆయన మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (అట్రాసిటీ యాక్ట్) గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను కులం పేరుతో దూషించడం, వేధించడం, దాడి చేయడం వంటివి ఈ చట్టం ప్రకారం నేరాలుగా పరిగణించబడ తాయని తెలిపారు. సామాజిక వివక్ష, ఆర్థిక దోపిడీ, భౌతిక దాడులను నిరోధించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి కొన్ని గ్రామాల్లో రేషన్ కార్డు సమస్యలు, ముఖ్యంగా రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం, పిల్లల పేర్లు చేర్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని వెంకయ్య అన్నారు.మీ-సేవాలో అనేకసార్లు దరఖాస్తుచేసుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు తమకు ఫిర్యాదు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ...పౌరహక్కుల పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల కళాశాలలు, పాఠశాలలను ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో మహిళల సాధికారత







**మహేశ్వరం, జులై 31( నినాదం న్యూస్):** చైతన్య మహిళా మండలి (సీఎంఎం) ఆధ్వర్యంలో, ఒరాకిల్ సంస్థ సిఎస్ఆర్ మద్దతుతో నిర్వహించిన గార్మెంట్ డ్రాఫ్టింగ్ మరియు స్టిచింగ్ శిక్షణ కోర్సు విజయవం తమైంది. ఈ కార్యక్రమం ద్వారా 180 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసి గురువారం గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పట్టభద్రులయ్యారు. ఈ సందర్భంగా ప్రతి శిక్షణార్థికి కుట్టు యంత్రాన్ని బహుమతిగా అందజేయడం జరిగింది. మహిళలు నాలుగు నెలల పాటు కఠినమైన శిక్షణలో పాల్గొని, నైపుణ్యంతో పాటు మార్కెట్ లింకేజ్, నాణ్యత నియంత్రణ, ఆర్థిక అక్షరాస్యత అంశాల్లో అవగాహన పొందారు.సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జయ సింగ్ థామస్ మాట్లాడుతూ - "సీఎంఎం అందిస్తున్న జీవనోపాధి శిక్షణ ఒరాకిల్ మద్దతుతో మరింత బలోపేతం అవుతోంది. ఇది మహిళల సాధికారతను పెంచుతూనే సమాజాన్ని కూడా ముందుకు నడిపించే చొరవ" అని అన్నారు. గ్రాడ్యుయేట్ అయిన మహిళలు తమ అనుభవాలను హృదయపూర్వకంగా పంచుకున్నారు. "అర్హతలు ఉన్నా ఉద్యోగం దొరకక నిరుత్సాహానికి లోనయ్యాను. సీఎంఎం శిక్షణ నాకు ఆత్మవిశ్వాసం ఇచ్చింది. ఇప్పుడు నేను కుట్టిన దుస్తులను గర్వంగా ధరిస్తున్నాను" అని ఒక శిక్షణార్థి పేర్కొన్నారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో 990 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిన సీఎంఎం, వచ్చే ఏడాదిలో మరో 450 మందికి శిక్షణ అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావడంలో ఈ శిక్షణ కీలకంగా నిలుస్తోంది.

## నైపుణ్యాభివృద్ధితో మహిళల సాధికారతకు కృషి




**మహేశ్వరం జులై 31 (నినాదం ):**
ఒరాకిల్ మద్దతుతో సీఎంఎం జీవనోపాధి శిక్షణ నుండి 180 మంది మహిళలు పట్టభద్రులయ్యారు. గురువారం 2001లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ చైతన్య మహిళా మండలి (సీఎంఎం), దాని మిషన్-ఆధారిత కార్యక్రమాల ద్వారా వేలాది మంది బలహీన మహిళలు మరియు పిల్లలపై ప్రభావం చూపుతూనే ఉంది. కులం, మతం, మతం లేదా రాజకీయ అనుబంధం పట్ల పక్షపాతం లేకుండా పేదరికం, దోపిడీ మరియు సామాజిక అసమానతలతో బాధపడుతున్న వారికి సేవ చేయాలనే నిబద్ధతతో సీఎంఎం రక్షణ, పునరావాసం మరియు సాధికారతపై దృష్టి పెడుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరం నుండి, ఒరాకిల్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) మద్దతు కింద, సీఎంఎం తక్కువ ఆదాయ వర్గాల యువతులకు గార్మెంట్ డ్రాఫ్టింగ్ మరియు స్టిచింగ్ శిక్షణను అందిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం, మరియు 2024 ఆర్థిక సంవత్సరం -25 ఆర్థిక సంవత్సరం నాటికి, 990 మంది మహిళలు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఆర్థికంగా స్వతంత్ర జీవితాన్ని ప్రారంభించడం ప్రారంభించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, ఈ చొరవ మరో 450 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. జూలై 31, 2025న, సీఎంఎం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 180 మంది మహిళా శిక్షణార్థుల మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్‌ను జరుపుకుంది. ఈ మహిళలు దుస్తుల డ్రాఫ్టింగ్ మరియు కుట్టుపనిలో నాలుగు నెలల కఠినమైన శిక్షణ పొందారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు, వారికి మార్కెట్ లింకేజ్, నాణ్యత నియంత్రణ మరియు ఆర్థిక అక్షరాస్యతపై జ్ఞానం కల్పించబడింది, దీని వలన వారు తమ సొంత సూక్ష్మ సంస్థలను ప్రారంభించడానికి లేదా అర్థవంతమైన ఉపాధిని పొందేందుకు వీలు కల్పించారు. గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో, 180 మంది శిక్షణార్థులలో ప్రతి ఒక్కరికి ఒక కుట్టు యంత్రం యూనిట్‌ను బహుమతిగా ఇచ్చారు, ఇది వారి స్వయం ఉపాధి ప్రయాణాన్ని వెంటనే ప్రారంభించడానికి వారికి అధికారం ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎంఎం వ్యవస్థాపక డైరెక్టర్ శ్రీ జయ సింగ్ థామస్ మాట్లాడుతూ.."సీఎంఎం అందించే స్వయం-స్థిరమైన జీవనోపాధి శిక్షణ, ఒరాకిల్ నుండి బలమైన మద్దతుతో, నిజంగా ప్రశంసనీయం. ఈ చొరవ వ్యక్తిగత మహిళలకు సాధికారత కల్పించడమే కాకుండా, సమాజాన్ని బలోపేతం చేస్తుంది మరియు పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉంటుం దన్నారు. అనేక మంది శిక్షణార్థులు హృదయపూర్వక సాక్ష్యాలను పంచుకున్నారు. ఒక గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్వయంగా ఇలా అన్నారు:"నా అర్హతలు ఉన్నప్పటికీ, నాకు తగిన ఉద్యోగం దొరకలేదు మరియు ఆశను కోల్పోయాను. సీఎంఎం మరియు ఒరాకిల్ చేసిన ఈ ఉచిత శిక్షణ నా స్ఫూర్తిని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. నేడు, నేను గర్వంగా నాచే కుట్టిన దుస్తులను ధరిస్తాను. ఈ కార్యక్రమం నన్ను స్వావలంబన మరియు స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి నమ్మకంగా చేసింది. చైతన్య మహిళా మండలి మరియు ఒరాకిల్ యొక్క ఉమ్మడి ప్రయత్నాలు గౌరవం, స్వాతంత్ర్యం మరియు దీర్ఘకాలిక సాధికారతను పెంపొందించడం ద్వారా జీవితాలను ఒక్కొక్కటిగా మారుస్తూనే ఉన్నాయి.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణకు ముఖ్యమంత్రి నిర్ణయానికి కృతజ్ఞతలు

**-పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్**




**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం):**
తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణానికి ముప్పును కలిగించే ప్రమాదకరమైన సింగిల్ ప్లాస్టిక్ కవర్ల వాడకం విస్తరాకులను వినియోగించడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయానికి పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో విచ్చలవిడిగా నాణ్యతలేని కవర్లు వాడడం వల్ల కవర్లు, విస్తరాకులు డ్రైనేజీల్లో వేయడం వలన పర్యావరణం కలుషితం అవడంతో పాటు భూమి, జలము కలుషితంగా మారుతుందని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా ప్లాస్టిక్ ను నివారించాలంటే ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోలా రవీందర్ ముదిరాజ్ పోరాటం చేయడంతో పాటు ప్రతి నాయకున్ని కలిసి పరిస్థితులను వివరించి ప్లాస్టిక్ ను నివారించాలని వినతి పత్రాలు అందిస్తూ మెమోరాండాలు అందజేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో హైదరాబాద్ లో భారీ వర్షాలు కురిసినప్పుడు ఓపెన్ నాళాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు అడ్డుగా పడి ఉండడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమేమవుతున్నాయి. స్థానిక ప్రజలు నివసించే నివాసాలలోకి వరద నీరు డ్రైజేజీ నీటితో కలిసి ఇందులోకి చేరడంతో నిత్యవసర సరుకులు ఇండ్లలో ఉపయోగించే ఎలక్ట్రిక్ ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ పనికి రాకుండా పోతున్నాయి. ప్లాస్టిక్ కవర్లను విస్తరాకులను వాడి బహిరంగ ప్రదేశాలలో వేయడం వలన గోవులు, గేదెలు వాటిని తిని అవి జీర్ణం కాక అనేక అనారోగ్య సమస్యలకు గురికావడంతో పాటు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన భూగర్భ జలాలు కలుషితం కావడంతోపాటు, భూమిపై విపరీతమైన కలుషితమేర్పడి కలుషిత వాతావరణం ఏర్పడుటకు కారణమవుతున్నాయి. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు విస్తరాకులు వాడకంపై నిషేధం విధిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నందుకు కోలా రవీందర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, విస్తరాకులు తయారు చేయకుండా తయారీదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన కోరారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు విస్తరాకుల నిషేధం సంపూర్ణంగా జరిగితే పర్యావరణ పరిరక్షణ తో పాటు ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడిన వారు అవుతారని ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు విస్తరాకులు వాడకం వలన వివిధ రోగాలకు గురి ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు ప్రస్తావించడం మనం పేపర్లో చదివే ఉన్నాం. ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో, మందిరాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోల రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం ప్లాస్టిక్ తో తయారు చేసే విస్తరాకులను తయారు కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం వలన ప్రజల ఆరోగ్యాలు కాపాడడంతోపాటు భూగర్భ జలాలను కలుషితం కాకుండా కాపాడడం, పర్యావరణాన్ని పరిరక్షించడం జంతుజాతులను సురక్షితంగా కాపాడడం తోపాటు గ్రామ రైతు లకు ఉపాధి కల్పించడానికి దోహదపడుతుందన్నారు. సహజ సిద్ధంగా పెరిగే మోదుగ, అరటి మొక్కలు విరివిగా పెంచి వాటి ద్వారా విస్తరాకులను తయారుచేసి ఎన్నో లక్షల మంది స్వయం ఉపాధి పొందడానికి ప్రభుత్వము దోహదం చేసిన వారవుతారని వాపోయారు. ఈ చర్యల వలన ప్రతి ఇంటి వద్ద, పొలాల గట్లపై అరటి తోటలను విరివిగా పెంచి భోజనానికి అరటి ఆకులు వినియోగించేలా రైతులు హోటల్ యజమానులు టిఫిన్ సెంటర్ల యజమానులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోలా రవీందర్ ముదిరాజ్ ప్రత్యేకంగా ప్రకటన రూపంలో కోరారు. మోదుగ ఆకులు అరటి ఆకులను వినియోగించడం వలన పశువుల కు దాన, పంటలకు అవసరమైన ప్రకృతి సిద్ధమైన ఎరువు లభిస్తుందని వివరించారు.

## నలబై గజాల్లో ఇళ్ళు కట్టుకుంటే కూల్చివేతలా?

**-పాత ఇళ్ళు కూల్చి... కొత్తది కట్టుకోవద్దా?**

**-పేదల పక్షానా నిలబడతాం.... పోరాటాలు చేస్తాం.**

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



**జవహర్ నగర్, జూలై 31(నినాదం):** పేదలు 40 గజాల్లో ఇంటిని కట్టుకుంటే ఆక్రమమంటూ అధికారులుకూల్చివేతలు చేస్తామనడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వమంటే ఇళ్ళను కూల్చే ప్రభుత్వంగా మారిందని, ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పే ప్రభుత్వంలో పేదలు జీవించటానికి చోటులేదా అంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లో సంతోష్ నగర్ లోని ఓ గిరిజన కుటుంబం 40 గజాల్లో పాత ఇంటిని కూల్చి కొత్తగా నిర్మించుకుంటే రెవెన్యూ అధికారులు ఆక్రమంటూ కూల్చివేస్తామంటే భయపడిన బాధిత కుటుంబాన్నిగురువారం సుదర్శన్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉన్న ఇంటి గోడలను ఎత్తు లేపి కట్టుకోవాలన్నా ప్రజలు భయపడుతున్నారని, అధికారులు విచారణచేయకుండా పోలీసు బందోబస్తుతో ఇళ్ళు కూల్చుతామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దళిత, గిరిజనులు అంటే చిన్నచూపా అంటూ దుయ్యబట్టారు. పైసాపైసా కూడబెట్టి పేదలు ఇళ్ళు కట్టుకుంటేఆక్రమమంటూ రెవెన్యూ అధికారులు విరుకుడుపడటం దుర్మార్గమని, ఇళ్ళమధ్యలో కట్టుకునే పాత ఇళ్ళను కూల్చవద్దనిఆన్నారు. ఆనంతరం ఉన్నాతాధికారులకు ఫోన్లే చేసి గిరిజన కుటుంబానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కమల్, రామునాయక్, బాబు, సంతోష్ గుప్తా, యాదగిరియాదవ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలి




**జమ్మికుంట, జూలై 31 (నినాదం):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల (బాయ్స్) వద్ద సర్వే నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల నుండి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడనిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థులను పట్టించుకునే పరిస్థితి ఎక్కడా లేదని వారు మండి పడ్డారు. అదేవిధంగా అరకొర నిధులతో కాలాన్ని గడిపేస్తూ విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఫుడ్ పాయిజాన్లు రాష్ట్రవ్యాప్తంగా తరచూ చూస్తున్నాం నాసిరకమైన కూరగాయలు మరియు సామాన్లు వాటికి సంబంధించినవి వాడడం ద్వారా విద్యార్థులు తినే భోజనంలో వారు ఫుడ్ పాయిజన్లకు గురి అవుతున్నారని వారు అన్నారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు, విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించే వారు లేకపోతే విద్యార్థులకు ఏ విధంగా లాభం జరుగుతుంది అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారు కానీ కీలకమైన విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దేనికి సంకేతం అని దీని ద్వారా పూర్తిగా విద్యార్థుల నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎడల కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తాం అని తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, నాయకులు సన్నీ, అభిలాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో చేపట్టిన రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు నేడు జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కు చెందిన ముఖ్య నేతలు కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ పాదయాత్ర మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రలో పాల్గొనుటకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాలకు కలిపి 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తాహసిల్దార్లు పాండు, లక్ష్మీ, మల్లికార్జున్, ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద సత్యశీలారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**గొల్లపల్లి, జులై 31(నినాదం):** అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రం లోని స్థానిక శ్యాం సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొని గొల్లపల్లి మండలానికి మంజూరైన 1658 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. అనంతరం 67 లక్షల రూపాయల విలువ గల 67 కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 18 లక్షల 41వేల రూపాయల 65 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదా రులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహిం చాలని, అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని తెలిపారు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ ,ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు సన్మానం

**10 సంవత్సరాలు ఏపిఎంగా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం**

**ఏపీఎం దేవానంద్**



**భీమదేవరపల్లి జూలై 31 (నినాదం )**
బదిలీపై వెళ్తున్న భీమదేవరపల్లి ఏపిఎం గజ్జల దేవనంద్ కు భరతమాత మండల సమైక్య లోని వివోఏలు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా దేవనంద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఈ మండలానికి సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం అన్నారు. నాకు సహకరించిన ప్రజా ప్రతినిధులు అధికారులు వివిధ సంఘాల నాయకులకు ముఖ్యంగా మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కలిగిన భీమదేవరపల్లి మండల మహిళలతో కలిసి పని చేయడం వలన ఈ మండలానికి రెండుసార్లు జాతీయస్థాయిలో ఉత్తమ మండల సమైక్య అవార్డు రావడం గర్వించినదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఒబిలు, సీసీలు ఇతర సిబ్బంది, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా పదవీ విరమణ

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె**



**దమ్మపేట, జూలై 31(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సోయం రాములమ్మ పదవి విరమణ కార్యక్రమం గురువారం పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని రాములమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం అదే పాఠశాలలో గత పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని కావ్యాను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ దిశలో విద్యార్థిని కావ్య కు ఉన్నత విద్యకు తన వంతు తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే విశిష్ట అతిథిగా మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు పాల్గొని విద్యార్థినిని సన్మానించి 1116 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఏటీడిఓ చంద్రమోహన్ పాల్గొని రాములమ్మని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలోనే ట్రిబుల్ ఐటీ సాధించిన కావ్యాను సన్మానించి ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శారద పాఠశాల అధ్యాపకుల బృందం రాములమ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఈ దిశలోనే కావ్య కు అభినందనలు తెలియజేశారు.

## బిటిపిఎస్ ప్రాంతంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**మణుగూరు బిటి పిఎస్ ప్రాంతంలో అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి**

**రేణుక అక్షర మహిళా డిమాండ్**



**మణుగూరు జూలై 31 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బి టి పి ఎస్ భద్రాద్రి పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను వెంటనే నిలుపుదల చేయాలని రేణుక చౌదరి అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అక్షర మహిళ సంఘం నేతలు మాట్లాడుతూ భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏరియాలో భూస్వాములు ఉన్నత వర్గాలకు చెందిన వారు ఏజెన్సీ చట్టాలను విస్మరిస్తూ అక్రమ కట్టడాలు కడుతున్నారని దీని వెంటనే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో బహుళ అంతస్తులకు అనుమతులు లేకపోయినా సంబంధిత అధికారులు బడాబాబులు కుమ్మక్కై బౌల్ అంతస్తులు నిర్మించడం చట్ట విరుద్ధమని వారు డిమాండ్ చేశారు. గిరిజన చట్టాలను తుంగలోకి తొక్కి ఉన్నత వర్గాలకు కొమ్ముగాస్తున్న స్థానిక అధికారులు బహుళ అంతస్తులు నిర్మించడం వల్ల భవిష్యత్తులో చాలా ప్రమాదాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెంతనే సింగరేణి కాలరీస్ గనుల్లో పెట్టే బాంబు బ్లాస్ట్ కి ఈ బౌల్ అంతస్తులు కూలిపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే స్థానిక అధికారు లతో కుమ్మక్కై బహుళ అంతస్తులు ఎంత నిర్మించడం చట్టబరుద్దమని వారు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై స్థానిక తహసిల్దార్ కి ఎంపీడీవో గారికి సాంబయ్య గూడెం పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇదే విషయంపై భద్రాచలం ఐటిడిపిఓ భద్రాద్రి జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ బౌల్ అంతస్తులపై నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం అక్షర మహిళా మండలి కోర్టును ఆశ్రయిస్తామని వారి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు పునెంసరోజ సీనియర్ నాయకులు షబానా, కోరి శ్యామల బొడ్డు సౌజన్య రెడ్డి బోయిన రేణుక నాంపల్లి రమణ దేరంగుల సుజాత కన్నాపురం వసంత శైలజ తదితరులు పాల్గొన్నారు.

